# 'అమర్ ప్రేమ'

- అరిశనపల్లి మల్లిఖార్జునరావు

పోస్టుమ్యాన్ కైలాసమందించిన మనియార్డర్‌ని తీసుకున్న అమర్ క్షణం కూడా ఆలస్యం చేయకుండా సరాసరి హోటల్ రింగ్స్ వైపు నడిచాడు.

హోటల్ రింగ్స్‌లో అన్ని సదుపాయాలు దొరుకుతాయి. ముఖ్యంగా మనశ్శాంతిలేని జీవులతో, కోలాహలకలయికలతో కాంతినిపొందే కళతో ఉంటుందా హోటల్‌లో-

అందుకే తనకి మనశ్శాంతిని పొందటానికే ఆహోటల్‌కి వెళ్తుంటాడు అమర్-

అమర్ ఇప్పుడిప్పుడే వృద్ధిలోకి వస్తున్న యువరచయిత. అతనిరచనలు ఫలానా పత్రికలో వస్తున్నాయని తెలిస్తే చాలు ఆపత్రిక కోసం వెయ్యికళ్లతో ఎదురుచూస్తుంటారు అనేకమంది పాఠక అభిమానులు।

వారిలో ముఖ్యంగా ఆడవారిసంఖ్యే యెక్కువని చెప్పవచ్చు. ఎందుకంటే అతనెప్పుడూ ఆడవారిమీద అభిమానం, జాలితోకూడిన రచనలు చేస్తుంటాడు కాబట్టి.

కానీ....

అతని రచనలు ఈమధ్య కాలంలో పత్రికలలో అసలేరాకపోవటం వలన కారణం తెలియని పాఠక మహాశయులంతా ఉత్తరాలమీద ఉత్తరాల ద్వారా తమ ఆందోళన వెలిబుచ్చుతున్నారు కానీ ఇప్పుడతనెవరికీ సమాధానమిచ్చే స్థితిలోలేడు_

మనిషిలో పూర్తిగా మార్పువచ్చింది అతని ఫోటోల్ని పత్రికలద్వారా చూసిన పాఠకఅభిమానులందరూ ఇప్పటివాలకం చూస్తే "ఇతను అమర్‌కాదు. యెవరో పిచ్చివాడనే" సందేహం వెలిబుచ్చకమానరు-

పెరిగిన గెడ్డంతో,మాసిన గుడ్డలతో పీక్కుపోయిన ముఖకళ్ళతో చెదిరిన మనసుతో వున్నాడు-

అతనిచూపులు ఏ వైపో, ఎవరి కోసమో వెతుకుచున్నాయి,

బిత్తరబిత్తరగా- అయినా చురుకుదనం కనిపిస్తుందా కళ్ళలో- నా నిరీక్షణ

కో ఫలితం దొరక్కబోదన్న ధీమాతో-

ం ం ం

ఆషి రింగ్స్ హోటల్‌లో నెంబర్ 23వగది.

ఆగదిలో బెడ్ పైన కూర్చొని ప్రక్కన ఉన్న స్టూల్ మీద విస్కీ సీసా ఓపెన్‌చేసి విస్కీని గ్లాసులో వంపుకొని గటగట త్రాగసాగాడు అమర్

మళ్ళీ- మళ్ళీ-

అదే పనిగా త్రాగసాగాడు —"

ఇప్పుడు పూర్తిగా అయిపోయింది ఫుల్‌విస్కీ బాటిల్ అంటే- అతనికిప్పుడే భూమ్మీద జనాభా ఎవరు కనిపించరన్న మాట। అవును నిజమే- ఎందుకంటే అతనసలెప్పుడు త్రాగిన పాపాన పోలేదు. అందుకే నేనతనికీ భూమ్మీద కనిపించరని అనగలిగాను- కానీ-

ఇప్పుడు తప్పనిసరి పరిస్థితిలో అతను త్రాగక తప్పలేదు. అందుకే క్రొత్త భిక్షగాడిలాముందు జరగబోయే పరిణామాన్ని ఆలోచించక అంత త్వరగా ఆ విస్కీబాటిల్‌ని ఖాళీ చేయగలిగాడు.

తొందరమీద ముందుకొస్తే ఘాటనిపించినా- తరువాత నడవలేని పరిస్థితి ఏర్పడింది అందుకే తూలిపోయి బెడ్ పైన వాలిపొయ్యాడు కదలిక మెదలిక లేని శవంలా

* * ౩

టంగ్ టంగ్‌మంటూ ఒక గంట గడిచిపోయిందప్పుడే.

రూం నెంబరు ఇరవయిమూడు ముందు నిలుచున్న హోటల్‌బాయ్ ఓ అర్ధగంట నుండి కాలింగు బెల్ బటన్ నొక్కుతున్నాడు. తలుపు తెరుచుకుంటుందేమోనన్న అలవాటు కొద్దీ

కాలింగు బెల్ మోతకి ఎక్కడో దూరం నుండి తనన్నెవరో పిలుస్తున్నట్లనిపించి నణుక్కోసాగాడుఅమర్ బాధగా లేచి కూర్చున్నాడు మళ్ళీ ఈ పాపపు లోకంలోకి వచ్చానే అన్నట్లుగా చాలా బాధతో ఫీలయ్యాడు,

కానీ ఏం చేసాడు. ఈ లోకంలో ఒక ప్రాణి విలువెంత అనే ఆలోచనకు రాసాగాడు. కానీ మళ్ళీ ఆగకుండా మోగసాగిందా కాలింగుబెల్

ఇక ఆ మోతని భరించలేకపోయాడు క్షణకాలం పాటు రెండుచెవుల్ని మూసుకున్నాడు బాధగా బెడ్ మీద నుండి లేసి భారంగా కదిపాడు తన కళ్ళని

చిరాకు మనసుని కంట్రోల్ చేసుకుంటూనే తలుపు తీసాడు. ఎదురుగా చిరునవ్వుతో నిలుచున్న హోటల్ బాయ్‌ని గమనించి ఏమిటని కళ్ళతోనే కోపగించాడు. గుడ్లురిమి చూసాడు. అందుకు బదులుగా-

"సార్! మీరు రాగానే నాకో విషయం చెప్పారు గుర్తుందా?" అంటూచిరునవ్వులతో ప్రశ్నించాడు హోటల్ బోయ్.

అడిగిన ప్రశ్నకిసమాధానాన్ని ఆలోచిస్తూ ఓ పది నిమిషాలు గడిపిన అమర్‌కి అసలు విషయం అర్ధమయింది.

"ఆఁ గుర్తుంది—ఏం చేసావు? కాయా పండా? "ఎంటిసార్! ఆ అమ్మాయి వచ్చప్పుడే ఓ అర్థగంట అయింది. ఎంత సేపు పిలిచినా మీరసలు పలికితేగా—? సరె అది పోనిద్దాంలేసారూ- అవిడ్ని లోనకు పంపించమంటారా?

"ఊఁ పంపించు"....

"అలాగే సార"ంటూ బయటకు పెళ్ళ బోయాడు.

"యేయ్ బాయ్- అగు మాట?"

"ఏమిటి సార్-?

"నీవు వచ్చేటప్పుడు ఇంకో విస్కీ బాటిల్ని తీసుకరా—"

"అట్లాగే సార్...."

"ఆలస్యం చేయక త్వరగా...."

"సరే మంచిది సార్—" అంటూ మెట్లు దిగి క్రిందకు పెళ్ళిపోయాడు" హోటల్ బాయ్....

బోయ్ పెళ్ళిపోయిన వైపే చూస్తూ ఒక్క క్షణం గడిపిన తరువాత తలుపులు వారగావేసి బెడ్ వైపు నడిచాడు అమర్.

సీసాలో చివరిసారిగా మిగిలిన కొంచెం విస్కీని నోటిలో పోసుకొని ఆలోచనలలోకి చేరుకోసాగాడు.

అమర్ ఆలోచనలన్నీ అతని ప్రేయసి సుజాత చుట్టూర తిరగసాగాయి. ఆమెతో గడిపిన మధురక్షణాల గురించే.

ఆమె తనని వదలి సరిగ్గా సంవత్సరము దాటింది. అందుకే అతనికి అవేదన, ఆక్రోందన ఆమె అంటేనే అస ... ...అసహ్యించుకునే శక్తి అతనికిలేదు అందుకే అతనికి ఆ బాధ బహుదూరపు బాటసారి వేట.

క్షణంలో బెల్లంచుట్టూర మూగే ఈగల్లా గడసిపోయింది కాలం

ఆ తరువాత పది నిమిషాల్లో.... చేతిలో విస్కీ బాటిల్తో, తలుపుని తోసుకుంటూ లోనకు ప్రవేశించిందో ఇరువయి సంవత్సరాల యువతి.

ఆమె పేరు ప్రేమ

పేరుకుతగ్గట్లుగా చాలా అందంగా వుంటుంది ప్రేమ. ఒక్క పలుచగా ఎత్తయిన వక్ష సంపదతో సన్నని నడుముతో, చలాకికళ్ళతో, నవ్వితే ముచ్చాల్లా మెరిసే పళ్ళు ఆకర్షణగా వున్నాయి.

పెచ్చని శరీరంమీద పచ్చని చీర, జాకెట్టుతో అదేరకం హ్యాండు బ్యాగుతో వచ్చింది ప్రేమ. ఆమె ముఖంమీద బొట్టులేదు ఇంకావర్ణించాలంటే-

ఒక్కమాటలో ఆమెనిచూసిన మరుక్షణం అద్దాల్లో అమర్చిన బొమ్మ గుర్తుకొస్తుంది

అంటే ప్రేమ ఎంత అందగత్తో మీరీపాటికి గుర్తుకి తెచ్చుకొనే వుంటారనుకుంటాను మీవూరులోని బట్టల షాపుల్లో బొమ్మల్లా?

అ-సరె ఆ విషయాన్ని వదిలేద్దాం ఇక అసలు విషయానికొస్తాను

ఆ రూంలోనికి అడుగుపెట్టుతూనే తలుపుకి గడియపెట్టేసింది ప్రేమ అమర్ పై పు తిరుగుతూ చిరునవ్వు నవ్వింది ముసిముసిగా-అప్పటివరకు మౌనంగా కూర్చొని వున్న అమర్ ఆమెఅందాన్ని

నవ్వుని,ఆకారాన్ని చూసి క్షణకాలంపాటు కంగుతిన్నాడు.

అంతకుముందు త్రాగిన కొద్దిపాటి విస్కీ మత్తు పూర్తిగా దిగిపోయింది పాటిలోనే వేడి చమటలరూపంలో భయటకు పోసాగింది. చెదిరిన మనసుతో లేసి నిలుచున్న అతనిగుండెలు గజగజ వణకసాగాయి. ముఖమంతా ముచ్చెమటలతో తడసిపోయింది వంటిపైనున్న బట్టలు పూర్తిగా తడిచాయి

కోపంతో వూగిపోతున్నాడు.. క్రూరముగా అరవాలనుకున్నాడు .. చేతిలో గొడ్డలవుంటే ప్రేమని ముక్కలుముక్కలుగా నరికివేయాలన్నంత కసి పుట్టుకరాసాగిందతనిముఖవాలకంలో. అట్టి స్థితినాధారం చేసుకొని మెల్లిగా కళ్ళని కదిపాడు ప్రేమవైపు

అమర్ వాలకానికి ఆశ్చర్యపోయిన ప్రేమ ఏంజరుగబోతూందోనన్న ఆలోచనలో ఆమె పడ్డది.

నుదుటమీద విపరీతమయిన చమట బిందువులతో గజగజవణికిపో సాగింది క్షణక్షణం.

భయంతో వణికిపోతూ కదలలేని స్థితిలోవున్న ఆమెచేతిలోనివిస్కీ బాటిల్ జారి క్రిందపడ్డది. అప్పటివరకుఉశ్ఛ్వాస నిశ్ఛ్వాసలతో నిండిన ఆగదిలో భంగకరంగా సీసాపగిలిన చప్పుడ్లు ఆసరాగా తీసుకొని క్షణక్షణాలు మౌనంగా గడిచిపోయాయి.

అంతలో ఆమెనుసమీపించిన అమర్ చెయ్యిపైకిలేసింది. ప్రేమచెంపఛెళ్ళురాసుకుంది.

అంతే—

ఆదెబ్బకు బాధగానేలకొరిగిన ప్రేమ నోటిలోనుండి ఏమాటా రాలేదు. కానీ అమర్ మాత్రం కోపంతో వూగిపోతున్నాడు- ఆవేశం అంతటితో ఆగలేదు. రాక్షసీ- అంటూమళ్ళీ చేతిని పైకెత్తాడు. కానీ అప్పటికే అతనిచేతిని తన చేతిని అడ్డుపెట్టిన ప్రేమకు కొంచెం కోపమొచ్చింది.

"ఆగండి"- అంటూ యెదురు తిరిగింది.

"ఇంతకుముందు ఒకదెబ్బ కొట్టితే పోనీలేఅని వూరుకున్నాను. కానీ- ఇప్పుడు మళ్ళీ చెయ్యి చేసుకోపోతున్నారు ........

అయినా అసలునన్నుకొట్టటానికిమీరెవరని? ఆఅధికారం మీకెవరిచ్చారు?— అంటూ తనచెంపమీద దెబ్బని మరచిపోవటానికి ప్రయత్నిస్తూ నిర్భయంగా అమర్‌తో ఖేటిపడ్డది ప్రేమ.

"నన్నుకొట్టే అధికారం మీకెవరిచ్చార"ంటూ ప్రేమ అన్న మాటలకి ఇంకా స్త కోపంముంచుకొచ్చింది అమర్‌కి

అలాగే మళ్ళీ ప్రేమపైన చెయ్యి చేసుకోపోయాడు అందుకు వద్దని వారించింది ప్రేమ.

"దయచేసి నన్ను అనవసరంగా ఆవేశపరచకండి నాకోపమొస్తే ఏం చేస్తానోనాకేతెలియదు. అయినా మీరు చదువుసంస్కారంవున్న పెద్దమనిషిలా

కనిపిస్తున్నారు! పైగా దేనికోపమో, ఎవరికోపమో మీరలా పిచ్చివారిలా అయ్యారని అర్థమవుతూనేవుంది కూడా అయినా అవన్నీ నాకనవసరంలెండీ— నేనుకేవలం మీకమ్ముడుపోయిన బొమ్మనని భ్రమించి నాపైన సర్వాధికారం చెలాయించాలన్నధీమా మీకుంటే వెంటనే మీడబ్బుని వాపసుతీసుకొండి"— అంటూతనహ్యాండ్ బ్యాగ్‌లోని డబ్బుని బయటకుతీసి లెక్కపెట్టసాగింది.

"బోడి వందరూపాయలిచ్చారోలేదో సర్వాధికారాన్ని చెలాయిస్తున్నాడు-పైగా చెయ్యికూడా చేసుకుంటున్నాడు- అసలు నన్నుకొట్టడానికీయనెవడో" అంటూ గొణుగుతూ—

ఆమెఅలా గొణుగుతుంటే- ఇంకాస్త తారాస్థాయికిచేరింది కోపం- తెలియని ఆవేశంతో వెర్రిగా ఆశ్చర్యం చెందాడు —

"నే ..నేనెవర్నా ....?.... తెలియదు. నేనెవడినో నీకు తెలియదూ?" అంటూ రెట్టింపు పట్టుదలతో ప్రశ్నించి ఫలితం లేక విఫలుడయ్యాడు.

త్రాగినమైకములో పిచ్చిపట్టిందేమో. ఇతనికన్నట్లుగామౌనంగావుండిపోయింది ప్రేమ-

ఆమె మౌనానికి మరికాస్త రెచ్చిపోయాడు అమర్.

"సుజాతా-! నీవు మౌనం వహించినంతమాత్రాన, నీవునన్నెరుగని దానిలా ప్రవర్తించినంతమాత్రాన నేనుమాత్రం నిన్నుమరువజాలను సుజా-!మరువలేను కూడా-? మరోజన్మంటూవుంటే ఆజన్మలోకూడా నీవేనాదానివికావాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను కూడా.

చెప్పుసుజా! నిజంచెప్పు! ఏమిటీ దారుణం? అంటూ నిలదీసి అడిగాడు ప్రేమని.

అందుకు ప్రతిఫలంగా బెల్లంకొట్టిన రాయిలా అతన్నేచూస్తూ నిలుచుండిపోయింది ప్రేమ. ఏంసమాధానం చెప్పాలో తెలియక అమర్ మాట్లాడుచున్నదేమిటో అర్థంకాక అయోమయ స్థితిలో గిలగిలలాడసాగింది.

"ఇతనునిజంగా పిచ్చివాడే- బోణీపూట బలేఖాతాని తీసుకొచ్చావు కదరా సర్వర్ గా!" అంటూ మనసులోహోటల్ బాయ్‌ని తిట్టుకోసాగింది-

అవునుమరిపాపం ప్రేమ మాత్రమేమి మాట్లాడకలదుఅసలుఅమర్ ఎవరో ఆమెకి తెలిస్తేకదా?

అందుకే మౌనపు ఆలోచనలతో ఇందాకమీరు చదివిన భావాలతో మౌనముగాఉంది.

ఆమె మౌనానికింకాస్త బాధ పడ్డది అమర్ మనసు.

"మాట్లాడవేం సుజా- నాతో మాట్లాడటం ఇష్టం లేదా? పోనీయిలే- ఇష్టంలేకపోతే లేదని చెప్పు- నీమనసును బాధపెట్టి మాట్లాడను.

...."సుజా? నాతో మాట్లాడు సుజా నాతో అసలు విషయం చెప్పు. అసలు నీకీపరిస్థితి ఎలా వచ్చిందో... ?"నంటూ మళ్ళీ ప్రేమను నిలదీసి అడిగాడు

మర్- ఆవేదన నిండిన మనసుతో, ర్థంతెలియని ఆలోచనలతో-

అతడి బాధను చూస్తున్న ప్రేమ మనసు ఆగలేకపోయింది- అందుకే- "అఁ చూడండి! మీరు నామాట నమ్మితా నంటే మీకో నగ్నసత్యాన్ని చెబుతా నంది"

అందుకు అంగీకారభావంతో అభ్యం తరం చెప్పక చెప్పమన్నట్లుగా మౌన ముగా ఆమెవైపుచూసాడు అమర్

"మీరేదో ప్రేమవ్యవహారంలో దెబ్బ తిన్న వాడిలా కనిపిస్తున్నారు కాబట్టి దయచేసి ఇంతకుముందు నాదగ్గర ప్రవ ర్తించినట్లు ఏఅమ్మాయిదగ్గర ప్రవర్తించ కండి పరిస్థితులు బాగుండవు"....

"అంటే నేను నీకు....!" సందేహ సందిగ్ధముతో ఆశ్చర్యం చెందాడు గుండె ను పగిలేట్లుగా-

"ఇప్పుడిప్పుడే పిచ్చివారవ్వబోతు న్నారు హాస్పిటల్లో చేరండి త్వరగా కోలుకుంటారు— లేకపోతే ఏమిటండి నేనేమిటి- మీరేమిటి? అసలు మీరెప్పు డయినా నాకళ్ళకి కనిపించితేగా మీరు ఫలానా అని గుర్తించడానికి" అంటూ ఓ ఉపన్యాసాన్ని దంచుకుపోయింది ప్రేమ-

కానీ మధ్యలోనే అందుకున్నాడు అమర్-

"ఏమిటీ....? నేనెవర్నో నీకు తెలి యదా! నిజంగా తెలియదా? తెలుసు- కానీ- పతనమయ్యావన్న ఆలో చనతో అసలు నేనెవర్నో తెలియని దానిలా నటిస్తున్నావు- కానీ— సుజా యేనాటకమాడినా నేనుమాత్రం ఆమధుర క్షణాల్ని, నీఅందాల్ని మరచిపోలేను-"

నీకు గుర్తుందా సుజాతా! ఆరోజులంటే- సరిగ్గా మూడుసంవత్సరాల క్రితం నీ చేతినుండి ఒక ఉత్తరాన్ని వ్రాసావు?"

అమర్ గారికి- నమస్కారాలు....

నేనిలా వ్రాస్తున్నందుకు అన్యధా భావించుకోవద్దు. నేను మీకు వుత్తరం వ్రాయాలని ఎన్నిరోజులనుండో అను కుంటున్నాను. కానీ—మీరు ప్రతిరోజు అగుపిస్తారు. మీరగుపిస్తున్నప్పుడల్లా నాకనిపిస్తుంటుంది మీకెప్పుడు వుత్తరం వ్రాయాలా అని- కానీ—

మొన్ననే మీ (మా) పత్రిక "జయ ప్రభ" ద్వారా మీ అడ్రసు తెలిసింది. అందుకే ఈ ఉత్తరం రాయగలుగు చున్నాను.

ప్రతివారం మా ఇంటికి జయప్రభ పత్రిక వస్తుంది. అందులోరాసిన మీరు "నిరీక్షణ" "వేశ్య" కధానికలు నాకు బాగా నచ్చాయి, వాటిని కత్తిరించి నా హృదయంలో దాచుకున్నాను. మీకు నాపైన నమ్మకమే ఈ ఉత్తరంతో పాటు నా ఫోటోని జతగా పంపించుతున్నాను మిమ్మల్ని ఎక్కడ కలుసుకునేది త్వర లోనే అడ్రస్తో ఉత్తరం రాయగలను అంటూ రాసిన నీ ఉత్తరాన్ని ముగిస్తూ ఇట్లు మీ సుజాత అని సంతకం చేశావు గుర్తుందా పోనీ అదీ గుర్తు లేకపోతే మరొకవారం రోజుల తరువాత ఇంకొక ఉత్తరం రాశావు బృందావన్ గార్డెన్లో కలుసుకోమని- ఆ విషయమైనా

గుర్తుందా, అంటూ ఆవేశంతో ఆవేదన వెళ్ళగ్రక్కుతున్న అమర్‌ని గమని స్తుంటే కొంచెం జాలి కల్గింది ప్రేమకు పవిత్రమైన పేర్మంటే ఇదేనన్న మాట అనే తలంపుతో ఉందామె.

"లేదు సుజా- అది కూడా గుర్తు లేదా? పోనీలే సుజా నా దురదృష్టమే ఇలా వున్నప్పుడు నీవుమాత్ర మేమి చేయగలవు? రెండు నిమిషాలు మౌ నంగా గడిచిపోయాయి.

తరువాత మళ్ళి ఏదో గుర్తుకొచ్చి నట్లుగా.

"ఆ సుజా, ఇంకో విషయం, ఆ రోజు బృందావన్ గార్డెన్‌లో నీవునిజం గానే నా కై నిరీక్షించేదానివేనా అనేఅను మానంతో నేనక్కడికొస్తే నా అను మానం నిజంకాదని రుజువుగా నాకో సమే ఎదురుచూస్తూ నిలుచున్నావు. నేన క్కడకు రాగానే నాకెదురు వచ్చి చిరు నవ్వుతో పలకరించి పరామర్శించావు. అంతేకాదు సుజా- అప్పుడు నేను నీతో కొన్ని విషయాలగురించి చర్చించాను కూడా.

నీవో లక్షాధికారికూతురువని సంఘం లో పేరు ప్రతిష్టలున్న కుటుంబంలో పుట్టిపెరిగినదానివని నేను నీకు తగనని కానీ- ఆ మాటలు పెదవులతో అనగలి గానే కాని మనసుతో అవలేకపోయాను కారణం। నేను నిన్ను సంవత్సరంనుండి చూస్తున్న మాట వాస్తవమే అంతేకాదు- నేను నిన్ను మనస్పూర్తిగా మూగగా ప్రేమించాను. నీ మూగప్రేమకి కార ణం నా బీదరికం. అందుకే ఏనాడూ నీతో మాట్లాడలేకపోయాను.

ఆరోజునాగురించి నీకన్నీ విషయాలు చెప్పాను నేను చదివింది బియ్యేననీ ప్రస్తుతం నిరుద్యోగిని ఇంకాఇంకా

అయినా అందుకు నీవు నన్ను సమ ర్థించావు. నీ హృదయంలో స్థానా న్నిచ్చావు. ఆస్తులు అంతస్తుల కన్నా తీయనిగి ప్రేమ ఒక్కటేనని. పుట్టి నప్పుడు మనతో రాని డబ్బు మధ్యలో వస్తే అది మనదెలా అవుతుంది.అందుకే మనం పోయేటప్పుడు అది మనతో రాదని ఇంకా ఇంకా నీతి పలుకుల్ని పలికి నాలో ప్రేమని అంకురింపచేశావు.

క్షణాలు, నిమిషాలు, రోజులు గడిసి పోయేకొద్దీ-

చెట్టులో, పుట్టలో, గుట్టలో అణు వణువులో పాతుకుపోయింది మనప్రేమ

అలా మొదలయిన మన ప్రేమని మూడు నెలలు తిరగకముందే చెట్టు నుండి ఆకుని త్రుంచినట్లు త్రుంచి పాగవేశావు. నాకు కనిపించకుండా పారిపోయావు. ప్రేమ ఒక మోసమని ఇప్పుడీ పరిస్థితిలో నిరూపించావు. కానీ సుజా నీకు తెలియదు. నా అనే వాళ్ళని మరచి అనుక్షణం నిన్నే కలవరిస్తూ రోడ్డెంట పడి, తిరుగుతూ పిచ్చివాడి నయ్యాను. కారణం నీపైన గల పిచ్చి ప్రేమకొద్ది అందుకే ఈమధ్యకాలంలో నాలోని రచయిత పూర్తిగా చచ్చి

పోయాడు. దుర్వ్యసనాలకు బందీగా మారిపోయిందీ-ఛీ! అందుకే నేనెవరో ఎరుగని దానిలా నటిస్తున్నావు. అయినా ఫర్వాలేదు సుజా నీవు మారి మళ్ళీ నాలో చచ్చిన ప్రేమకి పునర్జన్మని ప్రసాదిస్తే మామూలుగా ఆంధ్ర పాఠక అభిమాన రచయితగా మారుతాను!..

"ఏమంటావు సుజా" అంటూ ఇంకేదో చెప్పబోయిన వాడల్లా తన ప్రక్కన ప్రేమ లేకపోయేసరికి క్షణకాలం పాటు ఆశ్చర్యంతో అటూ ఇటూ పర్యేక్షించాడు వులికిపాటుగా తనకాళ్ళమీద పడుతున్న వెచ్చటి కన్నీటిని గమనించి క్రిందకు చూశాడు.

అతని కాళ్ళపైన పడి బావురుమంటూంది ప్రేమ.

"ఏమండీ! నా మాటని నమ్మండి. మీరు నిజంగా పొరపాటు పడుచున్నారు నేను మీరనుకుంటున్న సుజాతను కాను, నా పేరు ప్రేమ. నేను పుట్టుకతోనే ఒక వేశ్యని!—దయచేసి నా మాట విని పాపమా అభాగ్యురాలు ఏమయిందో కాస్త ఆరా తీయండి-"అంటూ అమర్‌ని ప్రాధేయపడ సాగింది ప్రేమ

అయినా-

"లేదు నీవే నా సుజాతవు, ఆ కన్ను ముక్కు తీరు"? అంటూ వర్ణనని అందుకోలేకపోయాడు అమర్

కానీ....

"ప్రకృతిలో మనిషిని పోలినమనిషి వుండొచ్చుగా?" అంటూ ఎదురుప్రశ్న వేసింది ప్రేమ-

"ఆఁ—! అవును-" అంటూ ఆశ్చర్యాలోచనలతో మునిగిపోయాడు అమర్

ఆతర్వాత-

ఓక్షణకాలంపాటు మౌనాలోచనల్తో గలగలపారే సెలయేటిపైనవున్న సొప్ప వంటులా గడిచిపోయింది కాలం.

అంటే ఇప్పుడారూం నిశ్శబ్దంచోటు చేసుకుందన్నమాట?

ఆనిశ్శబ్దాన్ని భంగపరుస్తూ-

"ఏమిటండీ- ఏమిటలా ఆలోచిస్తున్నారు?"అంటూ అడిగింది ప్రేమ.

"అబ్బే! ఏమీలేదం"టూ సమాధానమిచ్చాడు అమర్ ఆలోచనల్తో మునుగుతూ-

"అయితే కాలాన్ని వృధాచేయక వాడుకోండి-"

ఆహ్వానిస్తున్నట్లుగా అంది ప్రేమ.

ఆమె మాటలకు ఆశ్చర్యం చెందాడు అమర్-

"ఎందుకని?" అడిగాడు.

"మీడబ్బుతో నన్నెందుకు కొన్నారో అందుకు-"

"నేనొచ్చింది మనశ్శాంతి పొందటానికి. కాని ఆమనశ్శాంతేదో నీరూపమే ఇచ్చింది అదే పదివేలు-"

"ఆఁ అయినా నేనిప్పటి స్థితిలో వెలయాలిని. అందుకే మీకు సుఖానివ్వటం నాకనీస ధర్మం"

"ధర్మమా- ఖర్మమా? అసలు నీవు యిలా పతనమవటానికి గల కారణం?"

ప్రతికూలమైన పరిస్థితులు, మారని ప్రజలు కట్టుకున్న సంఘం-"

"పరిస్థితులకి లొంగినంత మాత్రాన సంఘమ్మీద కోపంతో ఇంత పాపం మూటకట్టుకోవాలా!"

"ఇది పాపం కాదండీ- నాపాలిట శాపం- నన్నంటి పెట్టుకు తిరుగుచున్న సమాజపు రూపం."

"ఆ ఉద్దేశ్యంతోనే ఈ పాపాన్ని చేస్తున్నావన్నమాట:"

"లేదు—! అయినా ఈ పాపాన్ని మీ మనుష్యులే డబ్బిచ్చి ప్రోత్సహిస్తున్నారుగా."

"అలాగని లోకాన్ని పాడుచేస్తావా-"

"ఆ లోకమే ముందు నన్ను పాడు చేసింది- ఫలితంగా పదిమందిలో నిలబెట్టింది."

'అందుకని సమాజంమ్మీద పగతీర్చుకుంటున్నావా?"

"అలా చెప్పే ధైర్యం నాకులేదు"

"అయితే ఎందుకు చేస్తున్నావీ పని ?"

"కాలేకడుపుకోసం, లేని ధైర్యం కోసం పైగా పుట్టుకతోనే తల్లిదండ్రుల్ని పోగొట్టుకొన్న అబలను. అంతేకాదు నాకున్న నాఅనే ఒక్కగానొక్క దిక్కు నాతమ్ముడు వాడికోసం......! కూలో నాలో చేసి వాడిని బాగా చదివించాలని నాకెంతో కోరికవుండేది. ఆ కోరికతోనే ఈ పాపపులోకంలో ప్రయాణిస్తున్న సమయంలో వాడికి కలరా జ్వరమొచ్చింది, అప్పుడు నేనెంత భయపడ్డానో నాకే తెలియదు? అందుకే వాడిని కాపాడుకోవటానికి డబ్బుకోసం ప్రయత్నించి విఫలమై నీతిగా బ్రతకలేక నిజంగా చావలేక ఆత్మను చంపుకొని అందాన్నమ్ముకుంటున్నా నీసంఘానికి.

నా అందాన్నమ్మగా వచ్చిన డబ్బుతో తమ్ముడ్ని బ్రతికించుకొనుటకై ఇంటికెళ్ళితే అక్కడ తమ్ముడు కాస్త ఈలోకాన్ని వదలివెళ్ళిపోయాడు—— అప్పటినుండి వంటరిదాన్నయి విసిగిన మనసుతో పిరికితనపు వయసుతో నీతిని వదిలి ఇలా అందాన్ని అమ్ముకుంటున్నాను"

"హుం అందముందని ఒక్కరాత్రికి వందతీసుకుంటావా?"

"ఆ వంద నాకే దక్కితే నేనీపాటికల్లా ఇలాంటివి పది బిల్డింగ్‌ల కట్టించేదానిని. అందులో నాకొచ్చేది ఇరువై రూపాయలే మిగతా ఎనభై రూపాయలు ఈ హోటల్ యజమానికి చెందుతాయి- ఎందుకని అడిగితే నా బ్రోకరేజ్‌తోపాటు పోలీసు వారి లంచానికి సరిపోతాయని చెప్పుతాడు- ... ....నాచేతికొచ్చిన ఇరవయి రూపాయలు నావంటి సోకులకి తిండిఖర్చులకి సరిపోవు-"

"చాలా మెలుకువగా మాట్లాడుతున్నావే-?"

"అదే వృత్తి నేర్పిన తొలిపాఠం-రోజు రోజుకీ రకరకాల మనుష్యులతో రంగుల్లా మారిపోతాయి ప్రతినిమిషాలు-"

"అయిన మీ జీవితరహస్యాల్ని సిగ్గు

విడిచి చెప్పుతున్నావా నీకు సిగ్గనిపించటం లేదా—!"

"సిగ్గనేదినన్ను విడిచి 4 సంవత్సరాల దూరంలో ఏనాడో కాపురం పెట్టింది- అయినా లేనిసిగ్గు నటించినా అదికేవలం ఎదుటవారిలో కామవాంచలేపజూసే రంగులనాటకం మాత్రమే-"

"నిజంగా నీలో ఓర్పు నేర్పు సమంగా వున్నాయి."

"ఆ రెండే చాలవు, ప్రతి నిమిషం మార్పు కావాలి. నాదగ్గర కొచ్చే రకరకాల వ్యక్తులు ఏవిధంగా ఆడిస్తే ఆ విధంగా ఆడాలి పాడాలి వారు కోరిన పని చేయాలి, అన్నీ భరించే గుండె ధైర్యం మాకుంటేనే ఈ వృత్తిలో నెగ్గుతాం"

"అయితే నీ జీవితానికో అర్థం పరమార్థం అక్కర్లేదా"

"కావాలి కానీ నాకా అవకాశాన్నిచ్చే దెవరు?"


VINAY
FANS



డబుల్ బాల్ బేరింగులు
అమర్చబడుటచే.....
ఎంతో మన్నికైనవి.
5 సం॥ల గ్యారంటీతో
తక్కువధరలలో లభిస్తున్నవి

కోస్టల్ జిల్లాలకు పంపిణీదారులు:
ఫోన్: 73761
దేవి ప్రసాద్ ఏజన్సీస్
11-30-41, శేషయ్య వీధి, విజయవాడ-1.

ఎందరో నీ పొందుకోసం వస్తారుగా? అందుకు ఏ ఒక్కరూ ముందుకు రాలేదా.

"లేదు, సమావేశంలో ఏవేవో ఆశల్ని రేపుతారు. ఆ ఆవేశం కాస్త తగ్గిన తరువాత మెల్లగా జారుకుంటారు."

అయినా నీకీ జీవితమ్మీద విరక్తి పుట్టలేదా;

పుట్టుతూంది కానీ విముక్తి పొందలేక పోతున్నాను,

"కారణం"

మంచి అనే పన్నీటిజల్లుతో నా పాపాన్ని కడిగివేయగల పుణ్యమూర్తి ఎప్పుడు దొరుకుతాడాఅని అనుక్షణంభగవంతుడ్ని వేడుకుంటున్నాను.

అంటే నీ ఉద్దేశ్యం భగవంతుడు నీమొర ఆలకిస్తాడనా?

ఎందుకొచ్చినట్లు మీకాఅనుమానం?

నీవు చెడినదానవు కాబట్టి —

"భగవంతుడు చెట్ట తవాడు, తనలో ఏ ఒక్క ఆకు (కుళ్ళిన భరించగలడు,

అయితే ఆ విషయం తెలిసే ఈ పాపం చేస్తున్నావన్నమాట,

సర్వం పోగొట్టుకున్నదానిని, ఇంతకన్నా ఏం చేయగలను చెప్పండి.

ఆఁ సరె అది పోనిద్దాం రండి — నేనింకా మాడులాడ్జీల కెళ్లాలి పైగామీకు పొద్దుపోతోంది కూడా.

పొద్దుకన్నా ముందు నా బుద్ధి పోతూంది.

ఎక్కడికి

"పతనమైన నీ జీవితంలోనికి-

దిగజారిన ఈ దీనురాలి గురించి దిగులుపడడం దేనికండి,

రండీ ఈ క్షణం మీకై మధురం, ఎదురుచూసే వసంతం-

కాదు-

ఎందుక్కాదు, మీరు డబ్బిచ్చి నన్ను కొన్నారుగా-

అవును, నేను కొన్నది నిన్నే- అయినా నీ మనసుని మాత్రం కొనలేదుగా-

"మనసుని కొనేవాళ్ళెవరూలేరు."

"నేనున్నాను చెప్పు నీమనసు ఖరీదెంతో?"

"మనసు ఖరీదు కెన్నడూ అమ్ముడుపోదు. నచ్చినవారికే తనంతట తానే అర్పణమవుతుంది- అయినా ఈ కళంకానికి అంతటి విలువనెవరిస్తారు చెప్పండి"

"నేనిస్తాను."

"అఁనిజమా....?" అంటూ ఆశ్చర్యముగా, ఆశగా అమర్ కళ్ళలోకేచూస్తూ వుండిపోయింది ప్రేమ.

"నిజం ప్రేమా నేను నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను."

"దేన్ని చూసి-"

"నీలో కనిపించని గతాన్ని చూసి, నీలోని ప్రతిఅణువులో సుజాత కన్పిస్తున్నందుకు-"

నేనీ సంఘం కాళ్ళక్రింద నలిగిన పువ్వును."

"అయినా నీ ప్రేమా, నీమనసు నలగలేదుగా?"

"నేను మైలపడ్డ మూర్ఖురాలిని-"

"శారీరకంగా మైలపడ్డావేకానీ మాన సికంగా పడలేదుగా? అయినా నాక్కావా ల్సింది నీమనసొకటే-"

"నాలోని మనసు ఈసంఘానికి కని పించదండీ-"

"ఈ సంఘంతో నాకుపనిలేదు."

"కానీ నేను భయపడాలి- ఎందుకం టారా? దాని విషపు చూపులకు, వింత వింత కోర్కెలకు-"

"అభయాన్ని వదులుకోవాలి."

"అభారం మోసేశక్తి నాకు లేదు-"

"ప్రేమా లోకమంటే ఎందుకంత భయం?"

"ఉప్పటివరకు తప్పు చేసినందుకు-"

"ఆపాపాన్ని చేసేసంఖ్య ఈ లోకం లో ఎక్కువే అయినా వాళ్ళందరికీ లేని భయం నీకెందుకు-?"

"వాళ్ళంతా భర్తలచాటు భార్యలు, కానీ నేనలాకాదు. నాకెవరూ అండగా లేరు వంటరిదాన్ని- అందుకే ఈ లోకా నికి భయపడాలి."

అలా ఫీలవుతూ ఎంతకాలమని జీవి స్తావు-?"

"నాఅందం హరించుకు పోయేంత వరకు అనేకజబ్బులతో ఈశరీరం కృశ్శి పోయేంతవరకు, నేనంటేనే అందరికీ అసహ్యం పుట్టేవరకు సంఘానికి భయ పడవలసిందే-"

"ఆదుస్థితి కలిగితే నీవు నిజంగా బాధ పడతావు."

"అదే భగవంతుడు నాకిచ్చినవరమని హాయిగా అనుభవిస్తాను-"

"కానీ మీకో విషయం చెబుతాను వినండి. లోకమనబడే పూవులతోటలో వాడిన పువ్వులాంటిదో అపువ్వు ఎందరి కాళ్ళక్రింద నలుగుతుందో-అలాగే నేను అందరి పొందులో నలిగాను, అ పూవు వాసనచూసి వదిలివేయపడినట్లే నాబుగ్గల పైన ఎందరి పెదాలు రాసుకుని వున్నాయో నాకే తెలియదు- ఆ పువ్వుని చేతిలోకి తీసుకొని నలిపేస్తే ఎలా విల విలలాడుతుందో అలాగే నేనూ- పలు వురి బిగిబాహుబంధాల్లో చిక్కినలిగినాశ నమైనానో ఈవిషయం మీకు తెలియదు కాబట్టి___?"

"నాకంతా తెలుసు!"

"తెలిసికూడా మీకిదేంపనీ:"

"నిన్నీ పాపకూపం నుండి విముక్తి రాల్ని చేయటానికి, నిగురించని నీ చీకటి బ్రతుక్కి వెలుగుని ప్రసాదించ డానికి-

'అంటే మీరలాచేసి నానుండేమాశి స్తున్నట్లో నాకర్థంకావటంలేదు-"

"నేనాశించింది పరులకి చిక్కని నీ జీవితం, పవిత్రమయిన నీజీవనం-"

"అంటే పవిత్ర మంగళ సూత్రాన్ని కట్టి నీదాన్ని చేసుకుంటారా!"

"అవును-"

"అలాచేస్తే మీరు నిజంగా సుఖాలకి దూరమవుతారు."

"సుఖాలకు దూరమయినా నీ దుఃఖ మును పంచుకుంటాను-"

"నీవాలకం చూస్తే ఈలోకులు నిజ ముగా నవ్వుకుంటారు-"

"నువ్వు నన్నుఅనుగ్రహిస్తే నవ్వి న ఆనోటినే ఏడిపిస్తాను"

"ఏడవరు మనల్ని ఏడిపిస్తారు. క్షణ క్షణం గతాన్ని గుర్తుకు తెచ్చి భయపెడ తారు. మనసుకి బాధకలిగిస్తారు, అలాగ యితే మనమెంతో కాలంకాపురముచేయ లేము "

"ఆభయము నీకక్కరలేదు. భగవం తుడే దిగివచ్చినా నిన్ను విడిచిపెట్టను: అయినా ఇంకానన్ను నమ్మలేదా ప్రేమా!

"నమ్మకం లేక కాదండీ కానీ..."

"కానీలేదు, బోణీలేదు అయినా నీ బాదేమిటో నాకుబాగా తెలుసు ప్రేమా! నీకు సమాజమనబడే అంగట్లో అమ్ముడు పోయిన అంగడిబొమ్మ అని పేరుందనీ, పతనమై మలినమయ్యానన్న దిగులు నీకుంది. కానీ—— ఒక్క విషయం నీకు తెలియదు ప్రేమ, ఆకాశములో ప్రకాశించుతున్న చంద్రుడ్నే మచ్చవుం దని ప్రేమించడం మానుకుంటున్నామా నేరేడుపండులో ముల్లుందని దాన్ని తిన కుండా వూరుకుంటున్నామా! అలాగే నీవుకూడా నాదృష్టిలో అంతే ప్రేమా!"

"దేవుడి కానుకగా లక్షలు వేసినా ఒక్కటే నిష్కల్మమైన మనసుతో చిల్లి గవ్వ వేయకపోయినా ఒకటే. సృష్టి ప్రతి రూపం దేవుడే కాబట్టి ప్రతీది అయన దృష్టిలో సమానమే—"నంటూ ప్రేమను ఓదార్చసాగాడు అమర్!

వారిరువురి మధ్య ఓక్షణం మౌనంగా గడిచిపోయింది కాలం.

అతర్వాత తనే అందుకున్నాడుమాట ల్ని అమర్;

—"ఇంకా ఏమిటి ఆలోచిస్తున్నావు ప్రేమా?"

"అ... అబ్బే!.... అదేంలేదండీ! మిమ్మల్నిగురించే. మీరు నిజంగా ఉత్త ములు, మీహృదయములో త్యాగంరాగం తోపాటు పాపం.పుణ్యం అనేవి రెండూ సమానమేనన్న భావముంది. పైగా నా పాపమును కడిగివేయటానికి వచ్చిన ప్రత్యక్షదైవస్వరూపులు మీరు"

అమర్ కాళ్ళపైన పడ్డది ప్రేమ హృదయంతో నమస్కరించుతూ.

అక్షణంలో ఎక్కడలేని ఆనందం, ఆశ రెండూ అమర్ ముఖంలో నాట్యమాడ సాగాయి.

"ప్రేమా—" అంటూ ఆనందంతో పరవశించాడు. ఎంతటి ఆనందము ప్రేమా" అంటూ స్వప్నాలని ఊహిం చుకుంటూ విరహగీతిక నాలకించసాగాడు అమర్.

"వాడిన మనసులో వసంతము కురు స్తుంటే ఆనందము కాదా?—— మనసు నేలనువదిలి నింగిలో విహరిస్తుంటే ఆనందంకాదా! ఈ ఆనందమంతా నీవి చ్చిన వరప్రసాదమే"నంటూ ఒక్క క్షణకాలంపాటు అమర్‌ను హొగిడింది.

"ప్రేమా! పురుషుల్ని మరీఅంతగా పొగిడితే ఎందుకూ పనికి రాకుండా పోతారు."

"అయినా నాపురుషులు అలాంటివారు కాదు, అందరికి, అన్నిటికి అధికులు."

"నాపైనంత నమ్మకము వుందా ప్రేమా!"

"మీలాంటి ఉత్తములే నమ్మకపోతే నన్ను నేను నమ్ముకోనక్కే_!" "చాలు_ నీమాటలేపదివేలు. ఈ ఒక్కమాటతో నా ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసావు-ఊఁ ....పద!" బయటకుదారితీస్తూ ముందుకు నడిచాడు అమర్.

అనుకోకుండా కలసివచ్చిన అదృష్టానికి అవధులులేనిఆనందంలో ఉక్కిరిబిక్కిరయినప్రేమ.ఇంకేమిఆలోచించక మౌనంగా అమార్ వెనకాల అడగులు వేసింది

కాని

నడస్తూ,నడస్తూనే అమర్కితెలియని అభ్యంతరంతో ఆగిపోయింది ప్రేమ,

ఆమె అలా ఆగిపోయేసరికి పరిస్థితి అర్థంకాక: కారణాన్ని అడుగటానికి ప్రయత్నించాడు అమర్

"అదేమిటి ప్రేమ!అలాఆగావు!అబ్బ త్వరగా వచ్చేసేయ్ మంటూ తొందర చేయసాగాడు.

"మతో వచ్చేయటానికే నిర్ణయించుకున్న నేనురాలేక పోతున్నందుకునన్ను క్షమించండి"

"ఆ....కారణంతెలుసుకోవచ్చా —

"....నేను హోటల్ యజమానికి మూడువేల రూపాయలకు అమ్మపడ్డాను. ....అయిన అంతకంటే ఎక్కువడబ్బునే నాశరీరం మీద సంపాదించాడుకూడ — కానీ నన్నువదలటంలేదు...."

"అంటే....?"

"ఆడబ్బుతిరిగి చెల్లిస్తేకానీ నేను మీతో వచ్చే అవకాశముండదు"

"లేకపోతే___!"

"నన్ను మీతోరానివ్వరు."

"అ....?ఓభగవాన్ ఏమిటీ విషమస్థితి-అంటూమనసులోనే తనతక్షణకర్తవ్యాని గురించి ఆలోసించసాగాడుఅమర్ రెండునిమిషాలు గడిచాయి. అంతే మెరుపులాంటి ఆలోచనొకటిమెరిసిందతని మనసులో --వెంటనే ఒక నిర్ణయానికి వచ్చాడు.

"సరే ప్రేమా_! అలాగే ఆడబ్బిద్దాం ఉండు నేనిప్పుడేవెళ్ళిఆమూడువేలరూపాయలు తీసుకొస్తాను. దయచేసి నీకోసమైనా ఇక్కడే వుంటానని ఎక్కడికీ వెళ్ళనని మాటవ్వు ప్రేమా

"అలాగేనండి మీరాక కోసమే ఈ జీవిత నిరీక్షణవుతుంది" అంటు అమీర్ చేతిలో చెయ్యి వేసింది ప్రేమ.

ఆ ఆనందాన్ని పురస్కరించుకొని పరుగున బయటకెళ్ళిపోయాడు అమర్ మరో ఐదునిమిషాలు గడిచాయి

ఇప్పుడు-

ప్రేమ ఆనందానికి అంతే లేకుండా పోయింది.

ఆ ఆనందంతో ఏవేవో గాలిమేడల్ని నిర్మించుకోసాగింది. తానొకగృహిణిగా నలుగురు పిల్లలకు తల్లిగా ఒక పవిత్ర హృదయానికి ఇల్లాలుగా ఇంకా, ఇంకా ఏవేవో వూహల్లో తేలియాడసాగింది. సరిగ్గా ఆసమయంలోనే కళ్ళు తిరిగితూలి

క్రిందపడిపోయి వాంతులు చేసుకొనసాగింది-

ం ం ం

అక్కడ-

ప్రేమని బంధవిముక్తురాలినిచేయుట కొరకు మూడువేల రూపాయలు తీసుకు రావటానికై రింగ్‌హోటల్‌నుండిబయట కొచ్చిన అమర్. తన దగ్గరంత డబ్బు లేకపోవటం వల్ల డబ్బుకోసం ఎక్కడక్కడనో ప్రయత్నించాడు కానీ- ఫలితం కనిపించక పోవటం- నిరుత్సాహంతో అలసట హృదయంతో నిరీక్షణ ప్రారంభించాడు.

సరిగ్గా అసమయంలోనే వడ్డీల పంతుల మాటలు అతని వికారపు ఆకారపు చేష్టలు గుర్తుకొచ్చాయి.

"ఏమొయ్ అమరో- సిరాకి- కాగితానికి పైసలేని వాడివి కల్పితం ఎందుకు రాస్తావోయ్! పనిలేకనా సరే అది పోనిద్దాం లేకా నానీవు పంపే కధలకి పత్రికలవారు ఎంతిస్తారోయ్-?"

"అరువై డెబ్బై రూపాయలిస్తారు"

"డెబ్బై-బోడి డెబ్బై రూపాయలా" అని వెక్కిరింపుగా నవ్వసాగాడు

"భలేవాడివయ్యా! బోడి డెబ్బై రూపాయల్నాశించి నీ కలం నుండివెలువడే మంచి మంచి కధల్ని అపత్రికల వారికి పంపిరిచి వాళ్ళని లక్షాధికారుల్ని చేయటం నీకు న్యాయమా చెప్పు-పిచ్చివాడా?- సరే అదంతా నాకెందుకులే కానీ నేనో మాట చెప్పుతాను చేస్తావా-"

"చెప్పండి-"

"చేస్తానని మాటిస్తే కానీ చెప్పను-"

"సరే — తప్పకచేస్తాను చెప్పండి"

"సరెనా- అం ఏమీలేదోయ్ కోపం రాదుగా ....?

"రాదు చెప్పండి-"

"సరెలేవోయ్- అంచూడునీవ్రువ్రాసిన ప్రతికధ నాకిచ్చేసేయ్-!

రచనపేరు నాదిపెట్టు! అలాచేస్తే నీ ఒక్కొక్కకధకి వెయ్యిరూపాయలిస్తాను బాగా ఆలోచించుకొని ఏమంటావో చెప్పు"

అంటు రకరకాల చరిత్ర పూటల్లోని మాటల్ని మాట్లాడాడు వడ్డీల పంతులు అప్పుడామాటల్ని తిరస్కరించినా ఇప్పుడతని మాటలే తనన్నిరక్షించగలవన్న నమ్మకనిర్ణయానికొచ్చి మెల్లిగా వడ్డీల పంతులు ఇంటివేపు నడిచాడు-

అక్కడ-

సమయానికి వడ్డీలపంతులు వుండటంవలన తనపనిని వెంటనే పూర్తిచేసుకోగలిగాడు అమర్-

ఓ అయిదు కథల్ని పంతులుసొంతచేసి అతనకొచ్చిన పైకాన్నితీసుకొని "థ్యాంక్యూ" చెప్పి తిరిగి రింగుహోటల్ వైపు పరుగెత్తసాగాడు.

త్వరగా రింగుహోటల్‌ని చేరాలనీ చేరుకోవాలనీ- మరింతత్వరగా ప్రేమని బంధవిముక్తిరాలని చేయాలన్న తపనతో అళ అర్భాటంతో అనంధ ఆవేశముతో- అనుక్షణం పరుగెడుతూనే వున్నాడు. గమ్యం తెలియని గుడ్డిపక్షిలా-

వచ్చిపోయే వాహనాలని సయితం లెక్క చేయకుండా ఆర్భాటదోరణితో అందర్నీ ఆకర్షించేపక్షిలా పరుగెడుతూనే వున్నాడు-

కానీ_

ఆశల మధ్యన నలిగే నాగరికతకి ఛిన్నముగానడిచే సమాజంలా, ఏదో ఒక దుక్షణంలో చెట్టునివీడే కొమ్మలా? మానాన్ని కోల్పోయినకన్యలా పెళ్ళి కాని తల్లిలా, వీడినబంధం వీడక వుండదులేఅని నిరూపించే ఒక మహత్తర శక్తిలా అయింది అమర్ పని-

దారినపోయే ఏదానయ్యగాడో తిని వుంటాడు అరటిపండును. వాడు తినగా మిగిలిన అరటితొక్కని నాజూకుతనానికి నోచుకోని నలుబదిలక్షల గవర్నమెంటు రోడ్డుని, కాంట్రాక్టర్లు అనబడే ఖరీదు దారులకమ్ముడుపోయిన ప్రభుత్వ వుద్యోగులు నిర్మించిన రోడ్డుపైన పరిశుభ్రత తెలియని సన్యాసిలా పారవేశాడు-

అందుకే దాన్ని చూసే స్థితిలోలేని అమర్ పరుగెడుతూనే దానిపైన కాలు పెట్టాడు. అంతే-

ఒక్కసారిగా తానెంత స్పీడుగా పరుగెడుతున్నాడో అంత స్పీడుగానే బోర్లా పడ్డాడు

అలా బోర్లాపడ్డ అమర్‌ని గమనించిన ప్రతి ఒక్కరు వెకిలిగా హేళనగా నవ్విపోయారు. కానీ నవ్వలేక పోయారు. ఆశ్చర్యంతో నోరెళ్ళ పెట్టారు కారణం లేకపోలేదు.

అమీర్ క్రిందపడ్డ మరుక్షణమే అతని మీద నుండి ఓ డబుల్ బెంజ్ దూసుకుపోవటమే

తనకు జరిగిన అన్యాయానికి చింతించక ప్రాణంపోయే చివరి క్షణంలో కూడ "ప్రేమా- ప్రేమా" అంటూ పేర్మిని కలవరించసాగాడు. కనులు మూతలు పడుచుండగారక్తపుమడుగులో విలవిలలాడుచూ ప్రాణాన్ని వదిలాడు

అప్పటి వరకు అతని చేతిలోబందోబస్తుగా వున్న నోట్ల కట్టలు మెల్లగా అతని చేతినుండి వేరుపడ్డాయి. గాలిలో లేసాయి. వెకిలి పంతులు నవ్వుని గుర్తుకు తీసుకు వస్తూ భగవత్ గీతలోని రుణానుబంధం రూపేనా అనే సూక్తి నొలికేస్తూ

.... .... —— ——

ఇక్కడ

కళ్ళు తిరిగి క్రిందపడి వాంతులు చేసుకున్న ప్రేమని డాక్టరు వచ్చి పరీక్షించి అమె వినరాని మాటని చెప్పి వెళ్ళిపోయాడు.

అ మాటని విన్న ప్రేమ కుళ్ళికుళ్ళి ఏడ్చింది. ఏడ్చిఏడ్చి వేసారిపోయింది.

"భగవంతుడా నాకేమిటి అగ్నిపరీక్ష క్షణం క్షణం నా జీవితంతో ఎందుకిలా ఆటలాడుకుంటున్నావు। నేనేం పాపం చేశానని। మంచి మనసుతో నన్నాదరిస్తానని వచ్చిన ఒక పవిత్రమూర్తి మాటని కాదనలేక పెళ్ళికి ఒప్పుకున్నందుకా। నన్నీ నాటిలాంటి నికృష్ట సమాజంలో ఒక తల్లిని చేయలేకపోతున్నావు నా బ్రతుకే భారమనుకుంటే అభారానికి

తోడు మరో భారాన్ని కల్పించుతూ నవ్వుకుంటున్నావా!

అవునులే.... నవ్వక ఏంచేయగలవు? అంతా నీ చేతిలోని పనేననిగా? ఇలా పరిహసిస్తున్నావు నరేస్వామీ! నీ నిర్ణయమే అలా వున్నప్పుడు నేనూ ఒక నిర్ణయానికొస్తాను.

నేనెలాగో ఆ పవిత్రమూర్తికి నా కడుపులో పెరుగుచున్న వారసుణ్ణి అంత కట్టలేను కాబట్టి కనీసం ఆయన ప్రేమ కోసమైనా నేను... నేను మరో జన్మ! "అంటూ విపరీతంగా దుఃఖించసాగింది

తనకు పట్టని నిద్దురకోసం ప్రీతి వాళ్ళు వాడుకునే నిద్దుర మాత్రల్ని తన హ్యాండ్ బ్యాగ్‌లోనుండి బయటకు తీసింది,

వాటిని ఒక్కసారిగా గుప్పెట్లోకి తీసుకొని నోట్లో పోసుకుంది మింగేసింది.

"అమర్ గారను మాటలకి కట్టుబడి వుండనందుకు నన్ను క్షమించండి, నీ పదాలను తన హృదుపెదాలపైన వుంచుచూ క్షణక్షణం నేలకువరవ సాగింది ప్రేమ

★

## ప్రజామిత్ర

సాగిపోతున్నది సాగిపోతున్నది.
ప్రమోదభరిత ప్రజామిత్ర చైత్రరథం
వీగిపోతున్నది వీగిపోతున్నది
ప్రగతి నిరోధక పైశాచిక గణ శత్రుసందోహం
మంచినే ధరించిన మానవులు
మానవతనే వరించిన మహోన్నతులు
నిర్మించిన లోక కల్యాణ కార్యాలయాలు
విజయ దేవతకే వెలయించిన దివ్యదేవాలయాలు
అతి వీరభయంకర మహోదగ్ర
సింహనాదారవాలు
సమరోత్సాహ శౌర్యసంజనిత
సముజ్జ్వలోపేత ప్రజాశక్తి కానవాలు
కర్మవీరులు సాధించిన ధర్మవిజయం
విశ్వశ్రేయస్సుకే అర్పింపబడిన సమవిజయం

-ఆచార్య భాపన్